క్లుప్తంగా

తెప్పలపై వెళ్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలోని మంథని గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి చెరువు నిండిపోవడంతో విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో సిబ్బందితో కలిసి లైన్‌మేన్ సల్ల శ్రీనివాస్‌యాదవ్ తెప్పల సహాయంతో చెరువులోకి వెళ్లి మరమ్మతు పనులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



రెంజల్(బోధన్): మండలంలోని పలు పాఠశాల్లో బుధవారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఆ సంఘం సభ్య నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సాయిలు, దేవిదాస్, సురేందర్‌రెడ్డి, సతీష్‌వ్యాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం



రుద్రూర్: కోటగిరి మండలానికి మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న అభయ ఆంజనేయస్వామి మందిరం వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కోటగిరి జెడ్పీటీసీ శంకర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎజాజ్ ఖాన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మతాల పేరుతో దాడులు సిగ్గు చేటు



ఆర్మూర్‌టౌన్: మతాల పేరుతో బీజేపీ ప్రభుత్వం దాడులు చేయించడం సిగ్గుచేటని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న, మూగ ప్రభాకర్, ఎల్లయ్య, తలారి చందు, పింజ అశోక్, బొజ్జన్న, స్టాలిన్, గంగాస్వామి, సాయిరాం పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన స్కూల్ డ్రెస్‌ను బుధవారం మాజీ ఎంపీపీ నాగాభూషణం విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు విద్యార్థులు కష్టపడి చదివాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయన్న, బీఆర్ఎస్ నాయకులు దాసరి వెంకటేశ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు కళాశాల కెప్టెన్, వైస్ కెప్టెన్, కల్చరల్ స్టోర్ వంటి విభాగాలకు కౌన్సిల్ బాడీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ధనవేణి మాట్లాడుతూ విద్యార్థినులు ఓటుహక్కును వినియోగించుకుని సమర్థులైన వారిని ఎన్నుకున్నారని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోటీతత్వం, నాయకత్వ లక్షణాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శరణ్య అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రోడ్లు చిధ్రం.. మరమ్మతులకు దూరం

నిర్లక్ష్యం వహిస్తే మరింత ప్రమాదం



మాణిక్‌భండార్ వద్ద ప్రమాదకరంగా ఉన్న బీటీ రోడ్డు



గొట్టిముక్కల, బొంకన్‌పల్లి మధ్య కొట్టుకుపోయిన రోడ్డు

మాక్లూర్: ఇటీవల కుర్షిన వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రోడ్లు కొట్టుకుపోయాయి. ఫలితంగా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత్యంతరం లేక అవే రోడ్లపై రాకపోకలు సాగిస్తున్నారు. అయితే రోడ్లు చిధ్రమైనా మరమ్మతుల గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. ధర్మోరా, మాందాపూర్ వద్ద బీటీ రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. గొట్టిముక్కల బొంకన్‌పల్లి మధ్య రెండు చోట్ల ఇటీవలే వేసిన బీటీ రోడ్డు కొట్టుకుపోయింది. ప్రస్తుతం ఈ రహదారిపై ప్రయాణం అంటేనే భయపడుతున్నారు. మాణిక్ భండార్ చౌరస్తా వద్ద రోడ్డుపై నడవడానికి కూడా వీల్లేకుండా ఉంది. అమ్రాద్‌తండా వద్ద అధికారుల నిర్లక్ష్యం కారణంగా తండా ప్రజలు మూడు రోజుల పాటు జల దిగ్బంధంలోనే ఉన్నారు. రైల్వే లో లెవల్ వంతెన వద్ద వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గంలేక రాకపోకలు మొత్తం నిలిచిపోయాయి. అధికారులు ఇప్పటికైన స్పందించి నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేసేందుక ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పాలకులు, అధికారులు తక్షణం స్పందించి వర్షానికి పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదాలకు అవకాశం



వర్షాలకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. మరమ్మతులు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రత్యేక నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలి.

– ప్రభాకర్, వల్లభాపూర్

ఇళ్ల పట్టాల కోసం స్థల పరిశీలన



చందూర్‌లో స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

వర్ని(చందూర్):చందూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఖాళీ స్థలాలను బోధన్ ఆర్డీవో రాజగౌడ్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలో ఉన్న రెవెన్యూ ,గ్రామపంచాయతీ ఖాళీ స్థలాలను ఆర్డీవో పరిశీలించారు. గత పది సంవత్సరాల క్రితం చందూర్ శివారులో నిరుపేదల కొరకు కేటాయించిన స్థలం లో పేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాలను చూపించక పోవడంతో నాలుగు ఎకరాల స్థలాన్ని పరిశీలించి ప్లాట్లను తయారు చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఒక్క 130 మంది నిరుపేద లబ్ధిదారులకు నాలుగు ఎకరాల స్థలంలో పట్టాలు ఇవ్వనున్నమని ఇందుకై ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. అనంతరం చందూర్ గ్రామపంచాయతీలో బదిలీపై వెళుతున్న చందూర్ తహసీల్దార్ వసంతను ప్రజాప్రతినిధులు సన్మానించారు. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి సురేందర్ రెడ్డి ,చందూర్ సర్పంచ్ కర్లం సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ వ్యరం అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పటిష్టతకు కృషి



ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ ప్రకటించిన రైతు, యూత్ డిక్లరేషన్‌తో పాటు కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి సూచించారు. పట్టణంలోని బుధవారం నిర్వహించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాలగడ్డ శ్రీకాంత్, మేకల రాకేష్, పీరాజీ నాగరాజు, జంగల సాయన్నను అభినందించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కియాదవ్, ఎస్‌కే బబ్లూ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి



ఆర్మూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: బీసీ కులగణన చేపట్టాలని ఆర్మూర్ డివిజన్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్‌తో 7న తిరుపతిలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు మల్లేష్,అరుణ్,అక్షయ్, శ్రీను, ప్రకాష్ పాల్గొన్నారు.

బాల్కొండ: బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్వహించనున్న బీసీ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం బీసీ నాయకులు జోగునర్సయ్య, ద్యాగ శేఖర్, పెండెం జ్ఞానేష్వర్, పృథ్వీ, నర్సింగ్‌దాస్ ఆవిష్కరించారు.

4న కార్మిక గర్జన

నందిపేట్: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద 4న నిర్వహించనున్న కార్మిక గర్జనకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. సయ్యద్ సమీర్, గంగాధర్, ప్రేమ్, ప్రవీణ్ కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



సాక్షి, నెట్‌వర్క్: పీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పలు మండలాల్లో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించి అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కుమ్మరి భవనానికి నిధులు మంజూరు



నిధులు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి రూ. 3 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ మారు శంకర్ తెలిపారు. బుధవారం మంజూరు పత్రాన్ని కుమ్మరి సంఘం సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆరెల్లి నవీన్‌గౌడ్, నవీన్, రాజేంధర్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): సుర్బిర్యాల్ గ్రామంలో బుధవారం యాదవ సంఘ భవన నిర్మాణ పనులను సర్పంచ్ సట్లపల్లి సవిత ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, సుధాకర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, విజయ్, యోగేష్ కన్నా, రామకృష్ణ, నగేష్, రవి, నవీన్, మల్కన్న, సాయన్న పాల్గొన్నారు.

ఈత మొక్కలను నాటించాలి



ఎడపల్లి(బోధన్): కల్తీలేని కల్లు అమ్మాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఈత మొక్కలను నాటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందని బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారం మంగల్ పహాడ్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈత వనాలను సంరక్షించుకోవాలని సూచించారు. సర్పంచ్ బట్టు హన్మాండ్లు , ఎంపీటీసీ వనజ పాల్గొన్నారు.

వర్షపు నీరు నిల్వ లేకుండా తొలగించాలి



బోధన్: పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా తొలగించాలని రుద్రూర్ ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు దినేష్, నరేందర్, సాయిచరణ్ రైతులకు సూచించారు. బుధవారం వారు సాలూర, బోధన్, పోతంగల్ మండలాల్లో వరి, సోయా చిక్కుడు తదితర పంట పొలాలను పరిశీలించారు.

కమ్మర్‌పల్లి: మండలంలో వర్షాలకు ఇసుక మేటలు వేసిన పంట పొలాలను ఉప్లూర్, కమ్మర్‌పల్లి, నాగాపూర్‌లో ఏఈవోలు రమేష్, రవి పరిశీలించి నష్టం అంచనా వేశారు.

హరితహారంలో మేము సైతం..



పెర్కిట్(ఆర్మూర్): హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 3,034 విత్తన బంతులను తయారు చేశారు. నేరేడు, వేప, కానుగ, అల్ల నేరేడు విత్తనాలతో బంతులను తయారు చేసి రోడ్లకు ఇరువైపులా నాటారు. విద్యార్థులను సర్పంచ్ నీరడి రాజేశ్వర్, హెచ్ఎం దూలూరి నర్సయ్య అభినందించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు రోహన్ గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్, చిన్నయ్య, సాయన్న, జయశ్రీ, రాజేందర్ గౌడ్, గ్రామస్తులు నరేష్, సునీల్, సురేష్, ప్రసాద్, రమేష్, ముత్తెన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



వర్ని: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రుద్రూర్ సీఐ జైతుష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం వర్నిలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ లోన్ యాప్, బెట్టింగు, లాటరీ తదితర వాటిపై మెసేజ్‌లకు స్పందించవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్సై కృష్ణ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

బోధనకు ప్రణాళిక తప్పనిసరి



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు నరేష్

వర్ని: ఫౌండేషన్, లిటరసీ, న్యూమరాలజీ బోధనలో సమయం వృథా కాకుండా ప్రణాళిక తయారు చేసుకోవాలని తొలిమెట్టు రాష్ట్ర పరిశీలకులు నరేష్ సూచించారు. బుధవారం వర్నిలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్ మండలాలకు చెందిన 65 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పరిశీలకులు కిషన్, ఎంఈవో శాంతకుమారి, నోడల్ అధికారులు మంజూష, గేమ్ సింగ్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని కమ్మర్‌పల్లి ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

పశువులకు నట్టల నివారణ మందు



వాడిలో పశువులకు నట్టల నివారణ మందు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

వేల్పూర్: మండలంలోని వాడి గ్రామంలో బుధవారం పశు వైద్య సిబ్బంది పశువులకు ఉచిత నట్టల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపు మహేశ్, మండల పశు వైద్యాధికారి సంతోష్‌రెడ్డి, సిబ్బంది షేక్ మౌలానా, మోయిజ్, దయానంద్, వాజిద్, సంతోష్ పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో బుధవారం మండల పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్ పాండే, ఉమా సహేర్ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎనుగంటి శంకర్‌గౌడ్, పశువైద్య సిబ్బంది టి వినిత, గంగాజమున, పాషా, శ్రీనివాస్, సాజిద్, బేగ్, దిలీప్‌లు పాల్గొన్నారు.

పుట్టిన పిల్లలకు తల్లిపాలే అమృతం



ఆర్మూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుదర్శనం



బోధన్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక..

ఆర్మూర్‌టౌన్/బోధన్/రెంజల్/బాల్కొండ:పుట్టిన పిల్లలకు తల్లిపాలే అమృతమని, పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని జిల్లా వైద్యాధికారి సుదర్శనం అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో బుధవారం తల్లిపాల వారోత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధికి తల్లిపాలు చాలా ముఖ్యం అన్నారు. బోధన్ గోసం బస్తీ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక రాథోడ్ పలు సూచనలు చేశారు. రెంజల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ ప్రమీలారాణి, మండల విస్తీర్ణాధికారి రవీందర్, ఏపీఎం చిన్నయ్య పాల్గన్నారు. బాల్కొండ మండలం బోపేపల్లిలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి పాఠశాల హెచ్ఎం లలిత, పంచాయతీ కార్యదర్శి వనిత వివరించారు.

కూలీలతో పారిశుధ్య పనులు చేయించొద్దు



వర్నిలో ఆందోళన చేస్తున్న కార్మికులు

మాక్లూర్/నందిపేట్/కమ్మర్‌పల్లి/రుద్రూర్/వర్ని: కూలీలతో పారిశుధ్య పనులు చేయిస్తే అడ్డుకుంటామని కార్మికులు అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలనే తదితర డిమాండ్లలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు 27 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. వర్నిలో ఎంపీవో చందర్ నాయక్ కూలీలతో పారిశుధ్య పనులు చేయిస్తుండగా కార్మికులు అడ్డుకున్నారు. నందిపేటలో సమ్మె చేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, రుద్రూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్ తదితరులు మద్దతు తెలిపారు. డిమాండ్లు పరిష్కరించాలని కమ్మర్‌పల్లిలో కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు.

చెక్కుల పంపిణీ



పిప్రిలో చెక్కులు అందజేస్తున్న ఉప సర్పంచ్

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి, ఫత్తేపూర్‌లో బుధవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కొత్తగా మంజూరైన పింఛన్లు, కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఫత్తేపూర్ సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి, ఎంపీటీసీ సామెర సురేష్ పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు గంగారెడ్డి, నల్లరమేష్, నోముల గంగారెడ్డి, గుడాల గంగాధర్, సంజీవ్‌రెడ్డి, రాజారెడ్డి, గొల్ల భూమన్న, బైరిరవి, రవి పాల్గొన్నారు.

వైభవంగా మాస కల్యాణోత్సవం



బోధన్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాస కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు, ఆలయ పూజారి కలకుంట్ల శ్రీధరాచార్యులు, దీపక్ దేశ్‌పాండే ఆధ్వర్యంలో కల్యాణం చేశారు. పబ్బుమురళి, మేక సుధాకర్, బొంతల సంజీవ్ ,రవి, పాటిల్ సంజీవ్ దంపతులు పెళ్లి యాజమానులుగా పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – మెగ్-2(ఇంగ్లీష్)2డీ-11.10,1.50 4.30,7.10,9.50

స్క్రీన్-2 – బ్రో (తెలుగు) - 10.50, 1.45, 4.40, 7.35, 10.30

స్క్రీన్-3 – బ్రో (తెలుగు) - 10.20, 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-4 – బ్రో (తెలుగు) - 11.10, 6.30 ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-2.40

రాఖ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ) - 10.00

సంక్షిప్తం

గుర్తింపును రద్దు చేయాలి

బోధన్: మౌలిక వసతుల్లేని బీఈడీ కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మీనాలే నాగేష్, శశిధర్ డిమాండ్ చేశారు.

5న ఖమ్మంలో వీహెచ్‌పీఎస్ సదస్సు

బోధన్: వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో 5న ఖమ్మంలో జాతీయ మహిళా సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ బుధవారం ప్రకటనలో తెలిపారు.

పండ్ల తోటలు పెంచాలి

నందిపేట్: పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సహిస్తున్నట్లు ఎంపీడీవో నాగవర్ధన్ తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న చిన్న సన్నకారు రైతులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న రైతులు 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు సరికాదు

బోధన్: నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్‌తో మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన సంఘ రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం సరికాదని ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ సాయికుమార్ పేర్కొన్నారు. సంఘటనకు నిరసనగా పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

రుద్రూర్: కొత్తగా ఏర్పాటైన పోతంగల్ మండలకేంద్రంలో పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయాలని బీజేపీ కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి బజరంగ్ డిమాండ్ చేశారు. బుధవారం పోతంగల్‌లో రాస్తారోకో నిర్వహించారు.

పశువులకు టీకా

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పశువులకు పశు వైద్యాధికారి గౌతంరాజ్ ఆధ్వర్యంలో గాలి కుంటు నివారణ, నట్టల నివారణ మందులను వేశారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల బిల్లుల మంజూరు

వర్ని(మోస్రా): మోస్రా మండల కేంద్రంలో 105 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ బిల్లులను మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిట్ల శ్రీరాములు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయ గౌడ్, రాము, గంగాధర్ పాల్గొన్నారు

ఉద్యోగులకు బదిలీలు సహజమే

ఎడపల్లి: ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఎడపల్లి మండల ఉపాధి హామీ పథకం ఏపీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గంగారాంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెంజల్ ఎంపీడీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో రాథోడ్ వాగు ప్రాజెక్ట్ అలుగుపై కల్వర్టు నిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కుంట ప్రతాప్‌రెడ్డి, నాయకులు నవీన్, ఆరెల్లి నవీన్‌గౌడ్, రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బాబురావు డిమాండ్ చేశారు.